FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

Follow :netifocusnewsdaily
www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
మంగళవారం 10,
ఫిబ్రవరి 2026

వెల: రూ.4/-
సంపుటి: 01 సంచిక: 40
పేజీలు: 04

Published From: Hyderabad
Editor: Mankali Tharun

# దమ్ముంటే.. కాస్కో

## తొర్రూరులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

## కేటీఆర్, దయాకర్‌రావుపై విమర్శల వర్షం



## దళితులను మోసం చేసింది బిఆర్ఎస్సే...

- దళిత ముఖ్యమంత్రి ఎక్కడ?
- దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ?
- దళిత బంధువు ఏది?
- దళితుల పక్షాన నిలబడ్డది కాంగ్రెస్ పార్టీ
- అబద్దాలు మానుకో కేటీఆర్..
- బిఆర్ఎస్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్, దయాకర్‌రావుకు లేదు చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- తొర్రూర్ ప్రచార కార్నర్ మీటింగ్‌లో ఝాన్సీరెడ్డి, ఎంఎల్ఏ యశస్వినిరెడ్డి





పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 9:

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రచారపర్వం నిన్నటితో ముగిసింది.**

కాంగ్రెస్ నేతలు ఆకట్టుకునే స్పీచ్‌లతో ప్రతిపక్షాలను రఫ్ఫాడించారు. సోమవారం సాయంత్రం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, దయాకర్‌రావులను ఉద్దేశించి ప్రసంగించారు. "దమ్ముంటే కాస్కోండి కేటీఆర్, దయాకర్‌రావు.. తొర్రూర్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా.." అని నిప్పులు చెరిగారు. ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు.. జై కాంగ్రెస్ నినాదాలతో తొర్రూరు పట్టణం హోరెత్తింది. ర్యాలీ అనంతరం అరిపిరాల క్రాస్ రోడ్ వద్ద పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సమావేశంలో యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డి ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు పట్టణ ప్రజలు ఆలోచించి అధికార పార్టీ అభ్యర్థులకు ఓటేసి అభివృద్ధికి బాటలు వేయాలని తొర్రూర్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ మాయమాటలకు మోసపోవద్దని తొర్రూరు పట్టణ ప్రజలకు తెలియజేశారు తెలంగాణను 10 సంవత్సరాలు మిగతా 2లో..







# కేటీఆర్, దయాకర్‌రావు..
# దమ్ముంటే కాస్కో

(మొదటి పేజీ తరువాయి)

దోచుకున్నది టిఆర్ఎస్ పార్టీ కాదని ఎమ్మెల్యే అన్నారు కేటీఆర్ మాట్లాడిన మాటలకు కౌంటర్ ఇస్తూ 4500 కోట్లు మరియు 2,500 కోట్లు ఎక్కడ ఉన్నాయి చెప్పు అన్నా అవి తెచ్చి తొర్రూర్ ప్రజలకు పంచి పెడతానని ఎమ్మెల్యే శేషం రెడ్డి అన్నారు ఇకనైనా కేటీఆర్ అన్న అబద్ధాలు మానుకో సంస్కారం నేర్చుకో కేటీఆర్ నుద్దేశించి మాట్లాడారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు మూడు ఎకరాల భూమి అందరికి ఇచ్చావు అన్న దళిత బంధు ఎవరికిచ్చావు అన్న పాలకుర్తి నియోజకవర్గం లో 180 గ్రామాల్లో ఎన్ని గ్రామాల్లో దళిత బంధువు మూడు ఎకరాల భూమి ఇచ్చినావు కేటీఆర్ చెప్పాలని శశిఫిన్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తోరూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు

ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ బ్రదర్ తెలంగాణను దోచుకున్నది మీర మాట్లాడేది సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకు ఎర్రబెల్లి దయాకర్ రావుకు విమర్శించే స్థాయి మీకు లేదన్నారు తెలంగాణ కోసం నీళ్లు నిధులు నియమకలన్నావు తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు ఎన్ని నియమాకాలు ఇచ్చావో కేటీఆర్ చెప్పాలని కేటీఆర్ ఉద్దేశించి ఝాన్సీరెడ్డి మాట్లాడారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నువ్వా మాట్లాడేది మహిళల గురించి మహిళలు అని చూడకుండా ఎన్నికల సమయంలో ఎంత ఇబ్బంది పెట్టావో మాకు తెలుసని ఝాన్సీ రెడ్డి అన్నారు దయాకర్ రావు మమ్ముల అమెరికా పంపిస్తాను అన్నావు నీకు దమ్ము ధైర్యం ఉంటే మమ్ముల అమెరికా పంపించు చూద్దాం అని ఝాన్సీ రెడ్డి ఫైర్ అయ్యారు తొర్రూరు గడ్డ నా గడ్డ అని ఝాన్సీ రెడ్డి అన్నారు దళితులను మోసం చేసిన చరిత్ర మీది దళితులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది దళితుల గురించి మాట్లాడే అర్హత మీకుందా కేటీఆర్ దయాకర్ రావు అని ఝాన్సీరెడ్డి ఫైర్ అయ్యారు. దయాకర్ రావు ప్రెస్టేషన్లో ఉండి మాట్లాడుతున్నారు.. ఆయన ఇంకా మంత్రినని ఫ్రస్టేషన్‌లోనే ఉన్నారు అని ఎద్దేవా చేశారు. తొర్రూర్ పట్టణ ప్రజలారా.. ఒక్కసారి ఆలోచించండి.. అధికార పార్టీకి ఓటెయ్యండి తొర్రూరు పట్టణ అభివృద్ధికి బాటిల్ వేయండి అంటూ తొర్రూర్ పట్టణ ప్రజలను ఝాన్సీరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లు కార్యకర్తలు తొరూరు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .












